LVPEI
So that all may see
L V Prasad Eye Institute

# అనుభవం...

మార్చి 2020

## భౌగోళిక సరిహద్దులను దాటుతూ - చేరుకోనివారిని చేరుకోవడం





డా శ్రీనివాస్ మర్మముల

“మారుమూల, గ్రామీణ మరియు నిర్లక్ష్యం చేయబడిన జనాభాకు సేవచేయగల అవకాశం ఉన్న ఒక సంస్థలో భాగమైన మనం అదృష్టవంతులం! బంగ్లాదేశ్ కాక్స్ బజారులో కుటుపాలోంగ్‌లో ఉన్న రోహింగ్యా శరణార్థుల శిబిరంలో నిర్వహించిన ఒక కంటిపరీక్షా కార్యక్రమంలో ఎల్విపిఇఐనుంచి మరో ఐదుగురి బృందంతోపాటు నేనూ భాగంగా ఉన్నాను. ఈ కార్యక్రమం వన్‌సైట్ (యూఎస్‌ఏ) మరియు బిల్డింగ్ రిసోర్సెస్ అక్రాస్ కమ్యూనిటీస్ (బిఆర్ఏసి - బంగ్లాదేశ్) భాగస్వామ్యంతో నిర్వహించబడింది. స్థానిక భాగస్వామి ఇంతకు మునుపు ఎల్విపిఇఐ కంటిపరీక్షా నిబంధనలను పాటిస్తూ 7000 మందికి ఒక ప్రీ-స్క్రీనింగ్ చేసి, కంటి సమస్యలున్నాయని గుర్తించిన 1800 మందికి ఇది ఒక ఐదురోజుల ఫాలో-అప్ కార్యక్రమం. పిల్లలతోసహా ఇందులో చాలామందికి అధిక వక్రీకరణ దోషాలు ఉన్నట్లు గుర్తించి, వారికి కళ్ళద్దాలను అందజేశారు. అప్పటివరకూ వైద్య సంరక్షణ వారి అందుబాటు మరియు పరిధికి మించి ఉండటంతో వారు అల్ప దృష్టితో జీవిస్తున్నారు. ఇటువంటి కష్టతరమైన భూభాగంలో ఉన్న, ఈ తక్కువ వనరుల తాత్కాలిక శిబిరాల్లో పనిచేయడం నిజంగా ఒక సవాలు. కానీ, మొట్టమొదటిసారి కళ్ళద్దాలు పెట్టుకుని ప్రపంచాన్ని మెరుగ్గా చూడగలిగినప్పుడు వారి ముఖాలలో సంతోషాన్ని చూడటమనేది అంతే సంతోషకరం! భాష అడ్డంకి కాలేదు, భావోద్వేగాలు అధికంగా ఉండేవి. మేము ప్రతిరోజూ చూసిన ఆ కృతజ్ఞతాపూర్వక చిరునవ్వులలో మా అలసట కొట్టుకుపోయింది.”

డా శ్రీనివాస్ మర్మముల ఎల్విపిఇఐలో ప్రజా ఆరోగ్య పరిశోధకులు మరియు ఈ కంటిపరీక్షా కార్యక్రమానికి వైద్య బృంద నేతృత్వం వహించారు.

## మన ఇల్లు!

ఈ పక్షుల జంట ఆంధ్రప్రదేశ్ కందుకూరు (ప్రకాశం జిల్లా)లోని మన ‘సుధాకర్ & శ్రీకాంత్ రావి ఐ సెంటర్’ (ద్వితీయశ్రేణి కేంద్రం)లో శాశ్వత నివాసులు.



28.48 మిలియన్ల (2 కోట్ల 84 లక్షల)కు పైగా ప్రజలకు సేవలనందించాము. సంరక్షణలో జటిలతతో సంబంధంలేకుండా అందులో 50% ఉచితం.

Your support will help us reach many more in need.

Make a donation

Save Vision
Save Life
Save Tax